తండ్రులూ జాగ్రత్త!

ఆ రోజు సోమవారం ఉదయం ఏడు గంటల సమయం, ఆకాశం నిర్మలంగ ఉంది.

రామకోటి నక్కలోంచి లేచినకికి కాళికు పొద్దెక్కి వచ్చింది. వది గంట లోపే మూడ్యం మాడ మారుతున్నాయి.

రామకోటి టిప్‌టాప్‌గా ముస్తాబై గడపదాటేసరికి వదకొండు గంటల యింది. కాలేజీ పుస్తకాలు సైకిల్ క్యారియర్‌కు తగిలిస్తున్న వాడల్లా, లుంబ్లోంచి తండ్రి పిలుపునిని, సైకిళ్ళ స్టాండేసి, లోపలికి వెళ్లాడు.

"ఏం నాన్నా పిలిచావా?"

"అవును. నీ పాకెట్ ఖర్చులకని నా పాకెట్ ఎందుకు దోచుకుంటున్నావో చెప్పు!"

"అవసరముండి పాతిక తీసుకొన్నాను. వందలేం తీసుకోలేదు నాన్నా!"

"నోర్ముయ్యరా గాడిద నన్నాసీ! నీ వాకి రేపు చదువులకు రోజూ డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయనుకొన్నావురా! దొంగనోట్లు మద్రిస్తున్నాడనుకొన్నావురా మీ నాన్న. రోజూ స్నేహితులకు డిన్నర్ పార్టీలివ్వటానికి!"

"ఈ వయసులో మాటి-మాటికి చేతులు జాపడానికి నేనేం చిన్నపిల్లా తినికాదు నాన్నా! నాకూ కొన్ని కోరికలూ, ఆశయాలూ ఉంటాయనే సంగతి మర్చిపోకండి. ఈ ఇంట్లో నా కొక స్థానం ఉందనేది గుర్తించండి. చెట్టంత కొడుకుని పట్టుకొని నా నా మాటలనటం మీకు భావ్యంగాలేదు నాన్నా! ముష్టి మూడు రూపాయలు కూడా ముట్టుకోటానికి అ మాత్రం చనువు నాకీ ఇంట్లో లేదా?"

"తనువా! నాకు పీకులు చెబుతున్నావా! కోడిగ్రుడ్డు రసం ఎలా క్రాగాలో మీ అమ్మమ్మకు పోయి నేర్పరా! క్రమశిక్షణలేని పీ కడుపెందుకురా అని కుమారరత్నం చెంపచెళ్లు మనిపిందాడు తండ్రి.

తన తండ్రి యింత హఠాత్తుగ తన పై చేయి చేసుకొంటాడని ఊహించలేక పోయాడు తను. రామకోటికి దిమ్మ తిరిగింది. ఇల్లు తలక్రిందులైందని పించింది. ఈ అవమానం భరించలేక పోయాడు. పరాభవికి ప్రతీకారంగా ప్రతిన బూనాడు.

"నాన్నా!.....నా ఒంటి మీద చేయిచేసుకొని చాలా తొందరపడ్డావు. నన్ను కొట్టినందుకు నీ చేత క్షమాపణ చెప్పించుకొనే వరకు ఈ ఇంటిగడప తొక్కను. నేటి నుంచి నువ్వు, నాకు తండ్రివికాదు, నేను, నీకూ కొడుకును కాదనుకో. గుడ్‌బై!" అని చేతులూపుకొంటూ బయటకెళ్లాడు రామకోటి.

దొంగ నన్నాసీ! ఎక్కడికి పోతావురా! రేపీపాటికి తరుపుమాడి, కాళ్ళలో నత్తువ నశించి నువ్వే ఇంటికి నడిచొస్తావురా!" కొడుకు తనమదుగునగానే అనుకొన్నాడు మనసులో శ్రీ శతకోటిగారు.

రామకోటి కాలేజీ స్టుడెంట్స్ యూనియన్‌కు అధ్యక్షుడు. తన కుమారుడు

సురేంద్రరావు కులకర్ణి

రాజకీయ దురంధరుడనే సంగతి శతకోటిగారికి తెలియదు.

కాలేజీ క్యాంటీన్‌లో కూర్చుని రామకోటి, చూపురుగ్రేలు నోట్లో అడ్డంగా పెట్టుకొని పెద్దగా ఈలవేసారు, ఇంకేముంది, విల-విలమంటూ గబ్బిలాల మూక క్లాసులు లెక్చరర్స్‌కే వదిలి. క్యాంటీన్‌వైపు పరుగులు లంకించుకొన్నారు. క్యాంటీన్‌లో కూర్చొనటానికి విద్యార్థులకు స్థలం చాలటంలేదు. అయినప్పటికీ, అడజస్ట్ చేసుకొంటూ సర్దుకుంటున్నారు.

"ఏమిటిగురూ! వేళాపాళాలేకుండ విజయవేరి మ్రోగించావు. ఏ మిటి విశేషం?" యూనియన్ ప్రెసిడెంట్ ప్రశ్నించాడు, రామకోటి చాలకాన్ని పసిగట్టగూ.

"అన్యాయం జరిగింది. మీరంతా సహకరించాలి." ప్రాధేయ పడ్డాడు రామకోటి.

"ముందు టీ-వలహారాలకు ఆర్డరివ్వు తర్వాత నీ గొడవ వింటాము." కార్యదర్శి తరువు నింపేందుకు తొందర చేశారు.

రామకోటి గత్యంతరంలేక టీ-వలహారాలకు ఆర్డరిచ్చారు. అందరూ సుష్ఠుగా తిన్నారు.

గురూ! మీటింగ్ క్యారీఆన్!" పక్కనుండా చూపించాడు యూనియన్ కోశాధికారి.

"అవును" అందరూ తలలూపారు అన్నట్లుగా.

రామకోటి. ఆ రోజు తనకు జరిగిన అన్యాయాన్ని పూసగుచ్చినట్టుగ తన సహచరులముందు ఏకరువు పెట్టాడు. కోడున ఏడ్చాడు. తన తండ్రితో వగ తీర్చుకొనానికి మీరంతా ఒకరోజు చదువుకు తిలోదకాలిచ్చి తనకు మద్దతు ప్రకటించాలని ప్రాధేయ పడ్డాడు. మీరు సహకరించకపోతే ఆత్మహత్యే తనకు శరణన్నాడు.

"ఒరే రామకోటి! ఏడవకురా! మీ నాన్న నిన్ను కాదురా కొట్టింది! మన యూనియన్ ముఖాన కొట్టాడు. ఇంత కంటే అవమానం మనకింకేం కావాలిరా! ఇలాంటి తండ్రులకు మనం ఈ రోజు బుద్ధిచెప్పకపోతే, మా యూనియన్లు మనల్ని క్షమించవు. పై ఫ్రెండ్స్! మీ రంతా ఏమంటారు?" కార్యదర్శి ప్రశ్న చిహ్నం వదిలాడు.

"తండ్రులకు బుద్ధి చెప్పాలంటాము" అనేక గొంతులు అరిచాయి.

"సో, డియర్ కామ్రేడ్స్! గెట్ రెడీ టు టేక్ యాక్షన్ ఎగెన్‌స్ట్ శ్రీ శతకోటి ఫాదర్ ఆఫ్ అవర్ బిలవుడ్ ఫ్రెండ్ రామకోటి. డియర్ యూనియన్ స్టుడెంట్స్! గివప్ యువర్ స్టడీస్ అండ్ ప్రోసీడ్ ఆన్ స్ట్రైయిక్!" ప్రెసిడెంట్ శ్రీకరం చుట్టాడు స్ట్రైయిక్కు నాందిగ

"స్ట్రైయిక్! స్ట్రైయిక్! స్ట్రైయిక్!" అంటూ క్యాంటీన్ బల్లలు బాదడం ప్రారంభించాడు తుర్రిశాళ్ళంతా.

నూతనోత్సాహం అందరి మొహాలలో నాట్యమాడింది. కేరింతలుకొట్టారు క్యాంటీన్‌కాళీ చేసారు. కాలేజీ కాంపౌండు దాటగానే సమూహం ఎంక్తి బిష్టమయింది. మిన్నుముట్టే నినాదాలతో ఊరేగింపు ముందుకు సాగింది.

"స్టూడెంట్స్ యూనియన్—జిందాబాద్!"

తండ్రుల అత్యాచారాలు—నశించాలి."

"రామకోటి—జిందాబాద్! శతకోటి—మూర్దాబాద్!"

కిష్కింధకాండ సమ్మె చేస్తుందనే వార్త నగరమంతా ప్రాకిపోయింది. కోతుల మూక కొంపలకు నిప్పంటించకుండ వుంటుందా! అనుకొని వర్తకులు తమ-తమ షాపులకు తాళాలు వేసారు. వాహనాలకు రోజులు మూడాయనకొని అందరూ వాటిని గ్యారేజీల్లో దాచేసారు. ఆర్. టి. సి. వాళ్ళు బస్సులు నడపడం మానేసారు. రోడ్లన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. చిన్న పిల్లలు అట-పాటలాపుకోలేని తల్లిదండ్రుల చంకనెక్కి కూర్చున్నారు. తమాషా చూట్టానికి.

పూర్వ సూచన లేకుండ విద్యార్థులు హర్తాల్ చేస్తున్నారని తెలియగానే పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో కలవరం బయలు దేరింది. నగర వీధుల కాపాలా కాయడానికి హుటా—హుటిగా పోలీసు బలాలు తరలించబడ్డాయి.

పోలీసులూ, ప్రజలూ అనుకొన్నట్టుగ అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు. స్ట్రైయికు ప్రశాంతంగ సాగిపోయింది. ఊరేగింపులో ఉత్సాహం పెల్లుబికి ప్రవహించసాగింది, హింసలో తమకువిశ్వాసంలేదన్నట్టుగామూకమంబు తెలగా ముందుకు కదిలి పోయింది. పోలీసులూ, ప్రజలూ ఆశ్చర్యపోయి చూస్తుండి, పోయారు. విద్యార్థి చరిత్రలో శాంతియుతంగా సమ్మె జరగడం యిదే ప్రథమావసరం మరి

ఊరేగింపు నగర నడి—బొడ్డు గుండా నడ్చి శతకోటిగారి భవంతి వద్దకు చేరుకొంది. గమ్యం చేరగానే గుంపు గట్టిగ నినాదాలు చేసింది.

"శతకోటిగారు—బయటకురావాలి."

"చేసిన తప్పుకు—క్షమాపణ చెప్పుకొవాలి."

"కొడుకులనుకొట్టె తండ్రులు—నశించాలి."

సమూహాన్ని ఉద్దేశించి సంబోధిస్తూ యూనియన్ కార్యదర్శి ఇలా అన్నాడు:—

"డియర్ కామ్రేడ్స్! మనం లక్ష్యం వరకు చేరుకొన్నాము. మీరంతాకొన్ని నిముషాలపాటు మౌనం వహించండి. మంతనాల కోసం ఒక ప్రతినిధిని

(మిగతా 6వ పేజీలో)

మాసంస్థ 13వవార్షికోత్సవ సందర్భంలో

మా అభిమానులు, మిత్రులకు మరియు మోటారు క్రెడిట్‌కు వారు ఇచ్చిన చూపిన అభిమానానికి, మాతందించిన సహకారానికి మేము హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెల్పుకొంటున్నాం:

కోటక్ మోటార్ స్టోర్స్

మోటార్‌స్పేరుభాగాలు, టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు మరియు ఇతర ఎలెక్ట్రికల్ డీలర్లు

అప్‌జల్‌గంజ్, హైదరాబాదు. ఫోను: 43882.

టెలిఫోన్ నెంబర్లు మార్పు

20/21-11-76వ తేదీ అర్ధరాత్రినుండి దిగువ తెల్పిన టెలిఫోన్ నెంబర్లు క్రొత్త నెంబర్లకు మార్చబడుచున్నవి. ఈ సందర్భంలో వాటిన్లో అసౌకర్యానికి మే మెంతో చింతిస్తున్నాం.

పాత నెం.	క్రొత్త నెం.	పాత నెం.	క్రొత్త నెం.	పాత నెం.	క్రొత్త నెం.
71000	71900	71275	71875	71529	71829
71012	71912	71286	71986	71542	71858
71015	71915	71295	71959	71546	71946
71016	71920	71296	71976	71549	71849
71030	71910	71302	71902	71556	71856
71032	71932	71307	71907	71564	71811
71050	71950	71312	71863	71566	71966
71055	71955	71319	71819	71620	71941
71058	71958	71327	71857	71628	71828
71059	71959	71331	71931	71634	71814
71063	71803	71351	71951	71639	71839
71068	71968	71360	71960	71648	71948
71085	71985	71361	71971		
71089	71909	71362	71972	71649	71809
71092	71992	71363	71973	71652	71852
71095	71965	71364	71974	71653	71903
71098	71998	71391	71991	71666	71956
71104	71904	71392	71976	71669	71979
71105	71892	71394	71994	71684	71854
71106	71906	71395	71885	71685	71888
71116	71851	71344	71996	71689	71897
71117	71917	71402	71922	71694	71887
71119	71919	71405	71820	71721	71921
71120	71920	71406	71806	71724	71913
71142	71962	71410	71890	71727	71938
71161	71961	71415	71977	71728	71847
71163	71923	71432	71952	71735	71873
71170	71970				
71177	71987	71436	71808	71736	71933
71181	71981	71441	71911	71738	71838
71192	71988	71448	71924	71740	71840
71196	71801	71466	71866	71746	71964
71210	71894	71468	71928	71749	71949
71215	71815	71470	71891	71750	71850
71216	71816	71478	71918	71753	71953
71229	71929	71491	71871	71754	71954
71235	71845	71494	71947	71759	71859
71236	71937	71504	71804	71760	71830
71239	71989	71505	71805	71761	71861
71243	71843	71515	71855	71762	71862
71244	71940	71517	71895	71770	71870
71265	71925	71518	71818	71774	71874
71272	71872	71519	71813	71781	71901
				71782	71982

జనరల్ మేనేజర్, టెలిఫోన్, హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ (ఆర్ అండ్ బి) డిపార్ట్‌మెంట్

సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయము,
పి. డబ్ల్యు. డి. (ఆర్ అండ్ బి) సర్కిల్, కరీంనగర్.
తేది : 5-11-1976

నెం. 22/టి ఎన్/టి 2/76-77 టెండర్లను కోరుతూ ప్రకటన

దిగువ పేర్కొనబడిన పనులకు ప్రతిదానికి కెదురుగా తెల్పిన తేదీలలో సాయంత్రం 3.30 గంటల్లోగా చేరునట్లు మూడు మరియు అంతకుపైగా తరగతిలో రిజిస్టరైన, అర్హులైన కంట్రాక్టర్లు మరియు స్థానిక వరములనుండి సూపరింటెండింగ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) సర్కిల్, కరీంనగర్ వారిచే నీలువేయబడిన టెండర్లు స్వీకరింపబడును.

టెండర్లు అదే రోజున సాయంత్రం 4.00 గంటలకు తెరువబడును. టెండర్లు లేక వారి అమోదిత ప్రతినిధులు హాజరగుటకు అనుమతి నీయబడినది.

క్రమ సంఖ్య	పని పేరు	టెండర్ డాక్యుమెంట్ల ధర	దరావతు పైకం డిపాజిట్ టెండరు వెంట పనులేక రు. రు. గా	దరావతు పైకం డిపాజిట్ ఎగ్రిమెంట్ సమయంలో పనులేక రు. రు. గా	టెండర్ షెడ్యూళ్ళతో పాటు డిపాజిట్ చేయవలసిన మొత్తం	పని పూర్తి చేయుటకు గడువు	టెండర్ షెడ్యూళ్ళతోపాటు టెండర్ డాక్యుమెంట్ అమ్మే తేదీ	టెండర్లను స్వీకరించుటకు తేదీ	టెండర్ డాక్యుమెంట్ల అమ్మే తేదీ	టెండర్లు స్వీకరించే తేదీ
1	2	3	4	5	6	7	8	9	10	11
1.	కరీంనగర్ జిల్లాలో హైదరాబాద్-కరీంనగర్ బాంబారోడ్‌లో కి. మీ. 0.00 నుండి 8.00 వరకు (కి. మీ. 141.00 నుండి 153.00 వరకు) రైవర్షన్ నిర్మాణం.	ఎల్. ఎన్.	రు. 6,880/-	రు. 4,220/-	ఎస్.ఎస్.డి. మరియు ఎ.ఎస్.డి కు గాను విడ్డాల మండి 7 1/2% రిజర్వుచేయబడును.	8నెలలు	రు. 52-50	10-12-76	15 మరియు 16-12-76	21-12-76
2.	కరీంనగర్ జిల్లాలో హైదరాబాద్-కరీంనగర్ బాంబారోడ్‌లో కి. మీ. 8.00 నుండి 6.00 వరకు (కి. మీ. 141.00 నుండి 153.00 మధ్య) రైవర్షన్ నిర్మాణం.	ఎల్. ఎన్.	రు. 6,880/-	రు. 4,220/-	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
3.	కరీంనగర్ జిల్లాలో హైదరాబాద్ కరీంనగర్ బాంబారోడ్‌లో కి. మీ. 6.00 నుండి 9.00 వరకు (కి. మీ. 141.00 నుండి 153.00 మధ్య) రైవర్షన్ నిర్మాణం.	ఎల్. ఎన్.	రు. 6,880/-	రు. 4,220/-	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
4.	కరీంనగర్ జిల్లాలో హైదరాబాద్-కరీంనగర్ బాంబారోడ్‌లో కి. మీ. 9.00 నుండి 12.00 వరకు (కి. మీ. 141.00 నుండి 153.00 మధ్య) రైవర్షన్ నిర్మాణం.	ఎల్. ఎన్.	రు. 6,880/-	రు. 4,220/-	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
5.	కరీంనగర్ జిల్లాలో హైదరాబాద్-కరీంనగర్ బాంబారోడ్‌లో కి. మీ. 12.00 నుండి 15.00 వరకు (కి. మీ. 141.00నుండి 153.00 మధ్య) రైవర్షన్ నిర్మాణం.	ఎల్. ఎన్.	రు. 6,880/-	రు. 4,220/-	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో
6.	కరీంనగర్ జిల్లాలో హైదరాబాద్-కరీంనగర్ బాంబారోడ్‌లో కి. మీ. 15.00 నుండి 17.20 వరకు (కి.మీ. 141.00 నుండి 153.00 వరకు) రైవర్షన్ నిర్మాణం.	ఎల్. ఎన్.	రు. 4,635/-	రు. 3,080/-	డిటో	డిటో	డిటో	డిటో	డిటో	డిటో

గమనిక:- 1. టెండరు షెడ్యూళ్ళకై దరఖాస్తుల వెంట పై పనికి టెండరు చేయుటకు అర్హతా ప్రూఫ్‌ను జతపర్చి పంపాలి.

2. టెండరు డాక్యుమెంట్ల ఖరీదును ఏ ప్రభుత్వ ట్రెజరీ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) డివిజన్, కరీంనగర్ పేరిట హెడ్ ఆఫ్ అకౌంట్ "882-క్యాష్ రెమిటెన్సెస్ అండ్ అడ్జస్ట్‌మెంట్స్ బిట్వీన్ ఆఫీసర్స్ రెండరింగ్ అకౌంట్స్ ది నేమ్ ఆఫ్ అకౌంటెంట్ జనరల్ పి. డబ్ల్యు. డి. రెమిటెన్సెస్ III అదర్ రెమిటెన్సెస్ (బి) బిట్వీన్ అడ్జస్టబుల్ బై పి. డబ్ల్యు. ఎకౌంట్ టువర్డ్స్ కాస్ట్ ఆఫ్ టెండర్డ్ ఎకౌంట్‌కు చెల్లించాలి. మరియు చలానాను టెండరు షెడ్యూళ్ళకై పంపే దరఖాస్తులో జతపర్చి పంపాలి. ఈ టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఎట్టి పరిస్థితులలోనూ వాపసు చేయబడదు.

3. ప్లానులు మరియు స్పెసిఫికేషన్లలో టెండరు డాక్యుమెంట్లను పైన తెల్పిన తేదీలోగా పనిచేయు ఏ రోజైనా దిగువ సంతకం చేసిన వారి కార్యాలయం నుండి పొందవచ్చును.

4. దరావతు పైకాన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) డివిజన్, కరీంనగర్ పేరిట డిపాజిట్ అండ్ అడ్వాన్సెస్ (బి) డిపాజిట్స్ నాట్ బేరింగ్ ఇంట్రస్ట్-843 సివిల్ డిపాజిట్ సెక్యూరిటీ డిపాజిట్ ఎకౌంట్‌కు చెల్లించాలి. చెక్కులు అంగీకరింపబడవు.

సం/- పి. వెంకన్న
ఎ/సి సూపరింటెండింగ్ ఇంజనీరు. (ఆర్ అండ్ బి)
కరీంనగర్ సర్కిల్, కరీంనగర్

DIPR-1882 ADVT/76

ఈవారం గ్రహబలం

21-11-76 నుండి 27-11-76వరకు

ప్రొఫెసర్ మూర్తి, ఎం. ఏ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ, 1-9-1113/20, దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్-44

గ్రహస్థితి

కేతువు మేషంలో,
గురుడు వృషభంలో,
శని కర్కాటకంలో,
రాహువు తులలో,
రవి, బుధ కుజులు వృశ్చికంలో,
శుక్రుడు ధనుస్సులో
చంద్రుడు వృశ్చికం, ధనుస్సు, మకరాల్లో

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)
ఏప్రిల్ 15-మే 14 మధ్య పుట్టినవారికి):-

మీరీ వారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని శుక్రశని వారాలలో నిర్వహించే ప్రయత్నం చేయడం మంచిది. మిగతా దినాలు మీకంతగా అనుకూలం కాకపోవచ్చు. ఈ వారంలో మీరు మీ ఆరోగ్యం విషయంలో తగు శ్రద్ధ వహించడం అవసరం. ఈ వారమంతా క్రమ హెచ్చుగానేఉంటుంది. ఎదురుచూచిన సర్వరిలాభాలు వెంటనే చేతికి అందికాక పోవచ్చు. అంతమాత్రాన మీరేమీ ఆందోళన చెందవసరం లేదు. మీ ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడం సమయానికి మీచేతిలో తగినంత డబ్బు లేక ఇబ్బంది పడడం తప్పనిసరి కావచ్చు. అయితే చివరిక్షణంలో మీకు ధనాదాయం లభించి మీ ఇబ్బందులు తీరడం మీకు ఆశ్చర్యాన్ని కలిగించవచ్చు

వృషభం

(కృత్తిక, 2, 3, 4, రోహిణి, మృగశిర 1,2: మే 15 జూన్ 14 మధ్య పుట్టినవారికి)

అది సోమవారాలు మాత్రమే మీకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగల్గుతాయి. ఈసమయంలోమాత్రమే మీరు తలపెట్టుకున్న పనులు కొన్నిఅయినా విజయవంతం కాగల్గుతాయి. మీరు ఈ వారమంతా మీఆశయసిద్ధికై కష్టించి పని చేయవలసియే ఉంటుంది. మీకు తప్పక సహాయపడతారని మీరు ఎదురుచూచిన వ్యక్తులు సకాలంలో మీకు అందుబాటులో లేకపోవచ్చు. ఉద్యోగాలలో ఉన్నవారు తమ పై అధికారులవల్ల మాటరాకుండా జాగ్రత్తగా మెలగడం అవసరం. ప్రయాణాలు శ్రమకరంగా ఉన్నా ఏ కొంతయినా ప్రయోజనకరంగానే ఉంటాయని చెప్పవచ్చు. మీఆర్థికపరిస్థితి సర్వసాధారణంగా సంతృప్తినీయగలదిగానే ఉంటుంది. కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడంవల్ల మీరేమీ మిగుల్చుకొనే అవకాశంఉండదు.

మిథునం

(మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3, జూన్ 15 జూలై 14మధ్య పుట్టినవారికి)

మీరు అన్నివిధాలా అభివృద్ధిని సాధించగల కాలంఇది. మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతం కాగల్గుతాయనే చెప్పవచ్చు. అయితే మీ ప్రయత్నాలకు తాత్కాలికంగా కొన్ని ఆటంకాలు ఎదురుకావడం కూడా తథ్యమే కావచ్చు. సాధ్యమైనంతవరకూ ఎ వ్వరితోను వాదోపవాదాలకు దిగకుండా తెలివి తేటలతో తప్పుకొని తిరగడం మంచిది. మీ ఆర్థికపరిస్థితి మీకీవారంలో తప్పక సంతృప్తినీయగల్గుతుంది. ఈ వారమంతా మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతూ ఉండడంవల్ల మీ నిలువలు వృద్ధిచెందుతాయి. ఉద్యోగాలలో కాత్కాలికంగానైనా ఉన్నతాధికారాలు లభించే సూచనలున్నాయి. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొన గల్గడమేకాక అధికారయుతమైన పదవులో నియోగింపబడే వీలుకూడా ఉంటుంది.

కర్కాటకం

[పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష: జూలై 15- ఆగస్టు 14 మధ్య పుట్టినవారికి]:-

ఈవారమంతా ఏదోరీతిగా మానసికంగా శారీరకంగా శ్రమహెచ్చుగానే ఉంటుందని చెప్పవచ్చు. ఒక పై పనుండి కొన్ని సమస్యలు పరిష్కారం అవుతుంటే మరికొన్ని సమస్య వెంటనే తలయెత్తుతూ మిమల్ని చికాకుపరుస్తూ ఉంటాయి. ఈ వారంలో డబ్బుఖర్చు చాలా హెచ్చుగానే ఉంటుంది. మంగళ బుధవారాలలో మాత్రంమీకు ఏదోరీతిగా కొంతఆదాయం సూచించబడుతు తున్నది. ఈ సమయంలోమాత్రమే మీరు తలపెట్టుకున్న కొన్ని కార్యక్రమాలయినా విజయవంతం కాగలవీలుఉంటుంది. మిగతా దినాలలో మీరు సాధ్యమైనంతవరకు ముఖ్య కార్యక్రమాలను వాయిదా వేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకోవడమే ఉచితం. మీ ఆరోగ్యం విషయంలోకూడా చాలాశ్రద్ధ అవసరము అవుతుంది.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1, ఆగస్టు 15-సెప్టెంబరు 14 మధ్యపుట్టిన వారికి)

మీ ఆర్థిక పరిస్థితి ఈ వారంలో మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగాఉన్నా ఎప్పటికప్పుడు ఏదోరీతిగా మీకు అవసరమైన డబ్బు మీచేతికిఅందుతూ ఉండడంవల్ల ఎట్టి ఇబ్బందీలేకుండా కాలం గడిచిపోతుందని చెప్పవచ్చు. సాహిత్యకళా రంగాలలో మీ ప్రతిభకు రాణింపులభిస్తుంది ఉద్యోగాలలో ఉన్నవారు తమ వాక్చాతుర్యంతో పైఅధికారుల మెప్పును పొందగల్గుతారు. ప్రయాణాలు కొంత శ్రమ కలిగించినా ప్రయోజనకరంగానే ఉంటాయని చెప్పవచ్చు. శుక్ర శనివారాలు మీకు అన్నివిధాలా అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగల్గుతాయి. ఈ సమయంలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతం కాగల్గుతాయి. శుభ వార్తలేవైనా అందేవీలుకూడా ఉంటుంది.

కన్య

(ఉత్తర 2, 3, 4, హస్త, చిత్త 1, 2 సెప్టెంబరు 15 అక్టోబరు 14 మధ్య పుట్టినవారికి)

ఈవారంలో మీరు తలపెట్టుకున్న పనులన్నీ విజయవంతం కాగల్గుతాయని చెప్పవచ్చు. ఆది సోమవారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు దిగ్విజయం కాగల్గుతాయి. ఈ విషయంలో ఉన్నత స్థాయిగల మీమిత్రుల సహాయసహకారాలు మీకు తప్పక లభిస్తాయి. ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేస్తున్న ప్రయత్నాలు కలసివస్తాయి. సాహిత్య కళారంగాలలో మీ పలుకుబడి పెరుగుతుంది. సభలలో సమావేశాలలో పాల్గొంటారు. నూతనవ్యక్తులతో పరిచయం నూతన ఆదాయ మార్గాలను చేకూరుస్తుంది. మీఆర్థిక పరిస్థితి ఈ వారంలో మీకు తప్పక సంతృప్తినిస్తుందనీ చెప్పవచ్చు. ఖర్చులుకూడా అంతగా ఎక్కువగా లేనందువల్ల మీనిలువలు పెరిగే వీలున్నది.

తుల

[చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3 అక్టోబరు 15-నవంబరు 14 మధ్య పుట్టిన వారికి]

శ్రమకుతగిన ఫలితం తప్పక లభిస్తుంది. మీకు ఇతరులనుండి రావలసిన డబ్బు కొంచెం ఆలస్యంగానైనా మీచేతికి తప్పక అందుతుంది. మీకుటుంబంలోని వ్యక్తులకై విలువైన వస్తువులను కొనుగోలుచేస్తారు. మంగళ బుధవారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా తప్పక విజయవంతంకాగల్గుతాయి. ఉద్యోగాలలో ఉన్నవారు కష్టించిపనిచేసి తమ పైఅధికారులమెప్పునుపొందగల్గుతారు. రాజకీయ నాయకులు తమ ప్రాబల్యాన్ని పెంపొందించుకొనడానికై శ్రమించి పనిచేయవలసియుంటుంది. ప్రయాణాలు లాభదాయకమే కాగల్గుతాయని చెప్పవచ్చు. ఆరోగ్యం విషయంలో మాత్రం శ్రద్ధఅవసరం.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ నవంబరు 15-డిసెంబరు 14 మధ్య పుట్టినవారికి):

ఈ వారమంతా మీచేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. కాని అది హెచ్చు మొత్తాలలో ఉండదు అదలాఉండగా ఖర్చులు పెరిగిపోతూ ఉంటాయి. ఎంత ఎర్చుపెట్టినా తప్పని సరిగా అదనపు వ్యయాన్ని కూడా భరించవలసి వస్తుంది. అయితే చివరి నిమిషంలోనైనా మీకు అవసరమైన డబ్బు మీ చేతికి అందుతూ ఉండడంవల్ల ఏ పనినీ వాయిదా వేయవలసిన అవసరం ఉండదు. ఉద్యోగ పరిస్థితులు ఉత్సాహాన్ని కలిగించేవిగానే ఉంటాయని చెప్పవచ్చు. ప్రయాణాలు కొంత శ్రమకలిగించినా లాభదాయకంగానే ఉంటాయి ఆరోగ్యం విషయంలో మాత్రం తగు ముందు జాగ్రతలు అవసరం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1, డిసెంబరు15, జనవరి13 మధ్యపుట్టినవారికి)

ఈ వారం పరిస్థితులన్నీ మీకేదో వింతగా కానవస్తాయి. చేతిలో డబ్బు ఉండకపోవచ్చు. కాని పనులనీమీ ఆగవు చెప్పుకోదగిన సమస్యలేవీ లేకపోవచ్చు. కానీ ఎందుకనో మానసికంగా కొంతఆందోళన కలుగుతూ ఉంటుంది. ఈవారంలో మీరు నిర్వహించాల్సిన భారీపనులేవీ లేకపోవచ్చు. పైపెచ్చుకావలసినంత విశ్రాంతి కూడా లభించవచ్చు. కాని ఎటో వెళ్ళికాన వస్తూ ఉంటుంది. ప్రత్యేకమైన అనారోగ్య మేమీ ఉండదు. కాని చాలా జడ్డకంగా, వాళ్ళంతా నొప్పులుగా ఉన్నట్టు ఉంటుంది మొత్తం మీద ఈవారం ఏ ఒడుదుడుకులు లేకుండా గడచిపోతుందని చెప్పవచ్చు. ఉద్యోగాలలో ఉన్నవారు మాత్రం పైఅధికారులవల్ల మాటరాకుండా జాగ్రత్తగా మెలగాల్సి ఉంటుంది.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2 జనవరి 14 ఫిబ్రవరి 14మధ్య పుట్టినవారికి)

ఈ వారమంతా చాలా హాయిగా గడచిపోతుందనే చెప్పవచ్చు ఈ వారంలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతమే కాగల్గుతాయి. ఇదివరలో అనుకూల పరిస్థితి లేకపోవడంవల్ల ఆగిపోయిన పనులు కూడా ఈ వారంలో పూర్తికాగలవీలున్నది. ఇంతకాలమూ నిరుద్యోగులుగాఉన్నవారు తమకు నచ్చిన ఉద్యోగంలోనో, వృత్తిలోనో చేరిపోయే అవకాశం ఉంటుంది. ఉద్యోగాలలో ప్రమోషన్లకు అవకాశంఉంది మీ ఆర్థిక పరిస్థితి ఈ వారంలో మీకెంతో సంతృప్తినీయగల్గుతుందని చెప్పవచ్చు బంధుమిత్రులనుండి ఆదరణ మెప్పులభించడంతోపాటు ఏ పైనా కానుకలు కూడా లభించే వీలున్నది. ప్రయాణాలు సుఖకరంగానూ లాభదాయకంగానూ ఉంటాయి

కుంభం

(ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర1,2,3 ఫిబ్రవరి 15 మార్చి 14 మధ్యపుట్టినవారికి)

ఉద్

కూచిపూడి నాట్యం త్వర అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన దంపతులు రాధా! రారారెడ్డి

రాధా రాజారెడ్డి నాట్య నైపుణ్యం

విఖ్యాత కూచిపూడి నృత్య నిపుణులు శ్రీ రాజారెడ్డి, శ్రీమతి రాధారెడ్డి విదేశాలలో 50 రోజులపాటు నిర్విరామంగా సాంస్కృతిక యాత్ర జరిపి ఇటీవల మాతృదేశానికి తిరిగి వచ్చారు. వీరు అమెరికా, కెనడా, ఇంగ్లాండ్, స్విట్జర్‌లాండ్‌లలో పెక్కు ప్రదర్శనాలిచ్చారు.

సెప్టెంబర్ 14, 15 తేదీలలో వీరు న్యూఓర్లీన్స్‌లో జరిగిన అస్టా సమావేశం సాంస్కృతిక సాయంకాలంలో బిడిని ఆద్యర్యాన నృత్యంప్రదర్శించారు. 15న న్యూఓర్లీన్స్‌లో 'మిస్సిసిపి' అశేవిలాసనౌకలో నృత్యప్రదర్శన మిచ్చారు. అస్టాసమావేశం సాంస్కృతిక సాయంకాలాలలో తొమ్మిది దేశాల విభిన్నసంస్కృతులకు ప్రాతినిధ్యం వహించే బృందాలు పాల్గొన్నాయి.

ఆ ప్రదర్శనాలకు భారతదేశం రాజా రాధాలను కూచిపూడి ప్రదర్శనంకోసం ఎంపిక చేసింది. అక్కడ ప్రదర్శనాలు జరిపిన అన్ని నృత్యబృందాలలోను రాజారాధాల కూచిపూడి నృత్యాన్ని రంగులలో హెలివిజన్ కేంద్రాలు ప్రసారానికి ఎన్నికచేశాయి. వీరు నెల రోజులపాటు అమెరికాలోని ప్రధాన నగరాలలో కూచిపూడి నృత్యం ప్రదర్శించగా, ప్రేక్షకులు పులకితులై పోయారు. ఈ ప్రదర్శనాన్ని అమెరికా హెలివిజన్‌శాఖ ఏకకాలంలోనే 600 కేంద్రాలలో ప్రసారం చేసింది.

వీరు కెనడా, ఇంగ్లాండ్, స్విట్జర్‌లాండ్‌లలోను పెక్కు ముఖ్య నగరాలలో 20 రోజులపాటు పర్యటనగా, ఒక్కొక్కప్పుడు రోజుకు రెండు చొప్పున ప్రదర్శనాలిచ్చారు. వీరు నృత్యం చేసిన చోటల్లా ప్రేక్షకులు ఆనందాతిశయాలతో పొంగిపోయారు. వీరు బోస్టన్‌లో ఎం. ఐ. టి. లోను, కామన్‌వెల్త్ ఇన్‌స్టిట్యూట్‌లోను ప్రసంగ ప్రదర్శనలు జరిపారు.

బ్రిటిష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ వీరితో గోష్ఠి జరిపింది. ఇటలీ హెలివిజన్ యూనిట్‌కోసం వీరు చాలాసేపు నృత్య ప్రదర్శనం చేశారు. లండన్‌లోని ఒక చలన చిత్ర సంస్థ వీరి నృత్య ప్రదర్శనను ఫిలిం తీయదలచింది. ఈ సంస్థ భారత దేశంలో పరిశుద్ధమైన సాంప్రదాయిక కూచిపూడి నృత్యాన్ని పూర్తిచిత్రంతీస్తుంది ఈ సంస్థ వచ్చే సంవత్సరం ప్రారంభంలో పని ప్రారంభిస్తుంది.

శ్రీ రాజారెడ్డి, శ్రీమతి రాధారెడ్డి విజయవాడలో జరిగే చలన చిత్రోత్సవంలో నవంబర్ 28న నృత్య ప్రదర్శన జరుపుతారు.

'ఆస్కార్' పోటీకి 'చోమనదుడి'

అమెరికా చలన చిత్రాల కళల అకాడెమీ నిర్వహించే పోటీలో ఉత్తమ విదేశీ భాషా చిత్రం అవార్డు పోటీకి మన దేశం పజెన కన్నడ చిత్రం "చోమనదుడి"ని పంపుతున్నారు.

భారత చలన చిత్ర సమాఖ్య ఈ ఎంపిక జరిపింది.

ఈ ఏడాది "చోమనదుడి" ఉత్తమ జాతీయ కథా చిత్రం అవార్డు నందుకున్నది.

అమృతవిద్య

(5 వ పేజీ తరువాయి

లభించకున్నను, ప్రశ్న ఋగ్వేదకాలము ననే ఉదయించినది. ద్వితీయ కాండ అష్టమపటలమున భూతాంకుడను రాజర్షి జరా మరణముల జయింపగోరి, అశ్వనీ దేవతలను [దేవవైద్యులను] స్తుతించి, ఇష్టకామ్యార్థ సిద్ధినొందినట్లు గ్రంథస్థమై యుండుటవలన-అట్టి మార్గము గలదను టకు [అవకాశమనుడు, సత్యమనుడు] ఉపపత్తి లభించినది.

ఈ ప్రవరణమువలన వేదఋషులు తమ పరిశోధన కొనసాగించిరనుటకు సాక్ష్యము లభించినది. ఎందరో పూర్వ ఋషులు చిరంజీవులైరన్న విషయము మన గ్రంథస్థ సాక్ష్యాధారములు గలవు. మహత్మ్యనాడుడు "రశరత్నాకర"మును అయుర్వృద్ధికరములగు ఓషధుల జెప్పి యున్నాడు. మృత్యుంజయ మహాధ్యమగుచో పీ ప్రస్తావనలన్నియు - ఊహా కల్పనలుగా నిరాకరింపవలయును. ఇందరిన్ని విధముల ప్రస్తావించినదట్లు సులభముగా నిరాకరించుట సాహసమే యగును. గావున విశ్వసనీయము, తర్క సహమగు ప్రబల సాక్ష్యమును వెదకి కొనవలసియున్నది. కీర్తిమగు స్వభావము గల శరీరమున మృత్యుంజయ సాధనజేయ ప్రత్యేక యంత్రాంగము నిర్మాణమై యున్నదనుటకును, అమృతమన్నది [ఓషధీరూపమునగాని, ప్రత్యేక యోగాభ్యాసరూపమునగాని] కలదనుటకును, ప్రమాణాంతరములు, ఆధునిక వైజ్ఞానికలోక సమ్మతమగు సాక్ష్యములు-వైద్య, శరీర నిర్మాణ శాస్త్రానభిజ్ఞుడ నైనను-మరొక పర్యాయము నిరూపింతును.

తండ్రులూ జాగ్రత్త

(4 వ పేజీ తరువాయి)

ఎమ్మకొని శతకోటిగారి వద్దకు పంపారి

"తర్కల సారాంశం బయటకు వెలువడే వరకు మనం శాంతిని పాటించాలి. తొందరపాటు విశాల పని ఓర్పులో పరిణామాలను పరిశీలించడం, అందుచేత, రాయబారిగా మనలో ఎవరిని పంపించాలో నిర్ణయించండి."

"మీరే వెళ్లాలి గురూ! మీకంటే కార్యశూరులు యింకెవరు వున్నారని." అందరూ ఏకకంఠంతో అరిచారు.

* * *

తీరేగింపు, వాళ్ళ అరుపులు చూడగానే శతకోటి గారికి ముచ్చెమటలు. పోశాయి. ఈ కోతులమూక తన భవంతికి నిప్పంటించెదాక కదిలేట్టు లేదను కొన్నాడు. తన పుత్ర రత్నం యింత అనర్థం తీసుకొస్తాడనీ కలలో కూడా ఊహించలేదు. గోటితో పోయేదానికి-గొడ్డళ్ల వరకు తీసుకొచ్చినందుకు కొడుకును కసిదీర మనసులో తిట్టుకొన్నాడు శతకోటి. క్షమాపణ చెప్పుకొని, సంధి చేసుకోవడం మంచిదనిపించింది తనకు. చేతి కఱ్ఱ ధరించి. కళ్ళద్దాలు సవరించుకొంటూ ముఖద్వారం చేరుకొన్నాడు.

ద్వారాలు తెరువగానే ఎదురుగా విద్యార్థి నాయకుడు తారసిల్లాడు. శతకోటి గారికి చాలా ఆశ్చర్యమేసింది తనే వాళ్ళను కల్సుకొందామనివస్తుంటే వాళ్లే ముందుగ తన వద్దకు రావడం చూసి విస్తుపోయారు.

"శతకోటి గారధంతే...?" విద్యార్థి నాయకుడు వీళ్లు నిమిలాడు. రామ కోటి గారిని ఎదురుగా చూసి.

"అవును. నేనే! ఎందుకు?"

"నా పెంట రండి."

కిమ్మనకుండా విద్యార్థి నాయకుణ్ని అనుసరించాడు శత కోటి. ఆయన్ను నేరుగా రామకోటి వద్దకు తీసుకుపోయి చూపిస్తూ—

"ఈ అబ్బాయి ఎవరో చెప్పగలరా?" అని ప్రశ్నించాడు విద్యార్థి నాయకుడు.

"గుర్తుపట్టకేం! వీడు మా అబ్బాయే లెండి!"

మళ్లీ చూసి చెప్పండి, మీరు పొరబడుతున్నారు."

"అయ్యో దేవుడా! నాకు పవ్వళ్లా మెల్లు లేవండి. వీడు మా వాడే అనటంలో ఎటువంటి సందేహం లేదు. మీరు నమ్మండి."

"శతకోటి గారూ! మీఅబ్బాయిని గుర్తుపట్టారు. సంతోషం. ఆవేకళ్లతో కాస్త చూసి చెప్పండి. మీ అబ్బాయి ఏ చెంపవాయించారో?"

"ఎడమ చెంపమీద కొట్టుంటాను హిహ్హి..."

"కాదు. రెండు చెంపలు వాయించారు. మీరు అబ్బాయినే కాదు. మా యూనియన్ మోహనకూడా కొట్టారు. మీకు తెల్సా?"

"ఇందులో నేను చేసిన అపరాధ మేమిటి? నా కొడుకును నేను కొట్టడం నేరమా? కని పెంచడం నేరమా? చదువులు చెప్పించడం కూడా నేరమా? మందలించడం అపరాధమా? జేబు ఖర్చులు యివ్వకపోతె నేరం. వేళకు తిండి పెట్టకపోతె నేరం. హాస్టలు ఖర్చులు భరించక పోతే నేరం. బట్టలు కుట్టించకపోతె నేరం. మీ దృష్టిలో తండ్రులు చేసే ప్రతి పని నేరమే!"

"అవును. మీరు మహాపరాధం చేసారు, అందుకు శిక్షనను భవించాలి.

"కని పెంచిన వాడికి లెంపకాయ కొట్టినందుకు తండ్రులు శిక్షననుభవించాలా? ఇదెక్కడి న్యాయం? ఎవరైనా వింటే నవ్విపోతారు!"

"నో, నో, ఏడుస్తారు ఫాదర్! నన్ను కని మీరు నా మీద పెద్ద మహాపకారం చేసినట్టుగా మరీ వాగుతున్నారు అది మీ బుద్ధి శకుణిత అలోచన. "నన్నె కనండయ్యోయ్!" అని మీ వద్దకు రెప్యూటేషన్ రాలేదు. నను దెగ్గెమని అప్లికేషన్ పెట్టుకోలేదు. మీ కనర. మీరు పెళ్ళి చేసుకొంది నన్ను కనడానికా? కాదు. ముమ్మాటికి కాదు. మీ ఆనందం కోసం మీరు పెళ్ళిచేసుకొన్నారు. యాక్సిడెంటల్‌గా నేను పుట్టాను. అంతే! మీరు చేసిన ఘన కార్యం ఏమ్మందిందులో?" తన కుమారుడు తనను ఈగలా తీసి పారేయడం సహించలేక పోయాడు శతకోటి.

"అయ్యా తప్పయిందిః వీడిని కొట్టినందుకు కాదు గాని. కన్నందుకు క్షమించమని కోరుతున్నాను. కాదన కండి!" శతకోటిగారు చేతులు జోడించారు.

ఈ నెల 26న విడుదలవుతున్న శ్రీ విజయకృష్ణా మూవీస్, "దేవుడే గెలిచాడు" వర్ణ చిత్రంలో విజయనిర్మల, విజయనరేష్ విక్టర్స్ రిలీజు.

చిత్రభూమి

అన్నపూర్ణాస్టూడియోకు ఆధునిక మిచెల్ రిఫ్లెక్స్ కెమెరా

అన్నపూర్ణాస్టూడియోలో నిర్మాతలకు అత్యంత అధునాతనమైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో అక్కినేని నాగేశ్వరరావు అధునికమైన మిచెల్‌రిఫ్లెక్స్ కెమెరాను 4లక్షల 85వేల వ్యయంలో తెప్పించారు. ఈ నెల 13వ తేదినాడు పత్రికా విలేకరులు స్టూడియోను సందర్శించినప్పుడు నాగేశ్వరరావు వారికి ఈ కెమెరాను చూపించారు. ఛాయాగ్రహణ దర్శకుడు సెల్వరాజ్ కెమెరాలో ఉండే సౌలభ్యాలను, అది పనిచేసేతీరును పత్రికా ప్రతినిధులకు డిమాన్‌స్ట్రేట్ చేసి చూపారు.

మామూలు కెమెరాలలో దృశ్యాన్ని బట్టి లెన్స్‌లు మార్చుకోవలసి ఉంటుంది. ఇలాటి లెన్స్‌లు బరువుండి ఏడువరకు అవసరమవుతుంటాయి. ఈలెన్స్‌లు సర్వేసారు సంవత్సరాలలో తయారైనవి ఉంటాయి గనుక అవి మారినప్పుడుచిత్రంలో రంగులలోకూడా స్వల్పంగా మార్పు వస్తుంటుంది. దాన్ని సరిదిద్దుకోవడం అవసరమవుతుంది. ఈ కెమెరాకు ఒకే లెన్స్‌వాలు, దాన్ని అవసరాన్నిబట్టి 20 నుండి 120 మిల్లిమీటర్ల పోకస్‌రేంజ్ వరకు సర్దుబాటుచేసుకోవచ్చు లెన్స్ మారదుగనుక రంగుమారే ఇబ్బంది లేదు. దీనిలో మరోవిశిష్టత ఎమిటంటే కంటిలో చూడడానికి వ్యూఫైండర్ విడిగా లేదు. ఆ లెన్స్‌లో నుండే చూడవచ్చు.

ఇలాంటి కెమెరాలు దేశంలో రెండు ఉన్నాయి. అయితే దీనిలోపాటు అక్కినేని సంపాదించిన ట్రాంచి జూమ్ లెన్స్ దేశంలో మరెక్కడాలేదు. ఈ జూమ్ పనిచేసేపద్ధతిలోకూడా సౌలభ్యాలుఉన్నాయి. టి4డాయిస్ట్ సర్వోకంట్రోల్ అనే సాధన సహాయంతో జూమ్‌లతోచేటిక్ కావాలనుకున్నంత సేపంలో దుందుకు చెయరకు తిరుగుతుంది. ట్రాలీని కాని కెమెరాను కాని కదపకుండా షాట్ దూరాన్ని మార్చుకోవచ్చు ఇదివరకు జూమ్‌లను చేతితో తిప్పేవారు. అందులోఉండే ఇబ్బందులను ఈ పద్ధతి తొలగించినది. ఈ కెమెరా తెలుపునలుపు, రంగుల చిత్రాలు తీయడానికేకాక, రెన్స్ హూర్చి సినిమాస్కోప్ చిత్రాలు తీయడానికి కూడా ఉపయోగపడుతుంది. దీన్ని ఆపరేట్ చేయడానికి కెమెరామన్‌కు ప్రత్యేకమైన శిక్షణ అవసరం కూడా లేదు.

ప్రపూర్ణ మూవీస్ తొలిచిత్రం

ప్రపూర్ణ మూవీస్ తొలిచిత్రానికి నవంబర్ 9న వాహినీస్టూడియోస్ లోని "ఎ" కియేటర్‌లో తొలిపాట రికార్డింగ్ జరిగింది. పరిశ్రమలోని ప్రముఖులు పెద్ద సంఖ్యలో వచ్చి చిత్ర నిర్మాతలకు తమ శుభాకాంక్షలు అందజేశారు. ఆత్రేయ రాసిన

పదుపొండి పావలారా నిదురపొండి
నలుకొనుచు లోకమెంతటి పేడపందో
తెలుస్తుంది...

అనే పాటకు జె. వి. రాఘవులు స్వరం సి. సుశీల గాత్రం సమకూర్చగా వి. శివరామ్ ధ్వని ముద్రణ చేశారు.

కృష్ణంరాజు, శారద నాయికా నాయకులుగా నటిస్తున్నారు. రావుగోపాలరావు, చంద్రమోహన్, అల్లురామలింగయ్య, మోహన్‌బాబు, సాక్షిరంగారావు, వడ్డిప్రియ, శ్రీదేవి, గిరిజారాణి ఇతర తారాగణం.

కథ, మాటలు గొల్లపూడి. నవంబర్ 22 నుంచి ఏ.వి.ఎమ్. స్టూడియోస్‌లో నిర్విరామంగా షూటింగ్ జరుగుతుంది. పి.చంద్రశేఖరరెడ్డి దర్శకుడు అన్నపూర్ణ ఫిలింస్ విడుదల.

ఫాల్కన్స్ ఇంటర్నేషనల్ పేరుతో నగరంలో మరో చిత్రనిర్మాణ సంస్థ

స్థానికులు కొందరు కలిసి "ఫాల్కన్స్ ఇంటర్నేషనల్" అనే పేరుతో ఏర్పాటు చేసిన చిత్రనిర్మాణ సంస్థకు ఈ నెల 14వ తేదీన రవీంద్రభారతి మినీ థియేటర్‌లో లాంఛనంగా ప్రారంభోత్సవం జరిగింది.

సినీహీరోల్డ్, ఇండియన్ హెరాల్డ్ పత్రికల స్థాపక సంపాదకుడు శాకూర్ వి. హరిప్రసాద్ సంస్థ చిహ్నాన్ని ఆవిష్కరించారు. సభకు 'ఆంధ్రభూమి' న్యూస్ ఎడిటర్, రాష్ట్ర ఫిలిమ్ సెన్సర్ బోర్డు సభ్యులు జి. యస్. వరదాచారి అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు.

తమ తొలిప్రయత్నంగా ఈ సంస్థవారు "సీతి సీ విలువెంత" అనే చిత్రాన్ని నిర్మించదలలారు. "నీతియితోటి మనుగడ సాగిస్తున్న మనిషిని యాతనల పాలుచేసి, హింసించి, పేరాడి అతనిలో రాక్షస ప్రవృత్తిని రేకెత్తించే సమాజనైజం" కథా వస్తువు. చిత్రం రచనా భాగం పూర్తయింది గణేష్‌పాత్రో సంభాషణలు వ్రాసారు. పాటల రికార్డింగ్ డిసెంబరులో పూర్తిచేసి జనవరి నుండి నగరపరిసరాలలో సహజ పరిసరాలలో చిత్రీకరించి రెండు నెలలలో చిత్రాన్ని పూర్తిచేయాలని సంకల్పించారు "అభిమాన వంతులు" అందించిన యువ దర్శకుడు కె.యస్. రామిరెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు.

శ్రీ వరదాచారి ఇలాటి కొత్త సంస్థలు రావలసిన అవసరం ఉందని, కొత్తవారు కొత్త ఆలోచనలతో, దృక్పథంతో, వచ్చి తెలుగు చిత్రసీమకు జాతీయ అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిపెట్టాలని అన్నారు. సినిమాలలో కొత్తవారు అనుభవము కాని, వనరులుకాని లేకుండా ప్రవేశించి ముడిపదార్థాలను వ్యర్థంచేస్తున్నారు గనుక కొత్తవారి ప్రవేశాన్ని క్రమబద్ధం చేయడానికి లైసెన్స్ పద్ధతిని ప్రవేశ పెట్టాలని పరిశ్రమలో స్థిరపడిన కొందరు పెద్దలు చేస్తున్న సూచనను ప్రస్తావించి వరదాచారి అలాటి నియమాలు ఏవైనా భావ ప్రకటనా స్వాతంత్ర్యానికి దోహదం చేసేవిగా ఉండాలే తప్ప ప్రతిబంధకంగా ఉండకూడదని అన్నారు.

శ్రీ శాకూర్ తమ ప్రసంగంలో చిత్ర రంగంలో వాతావరణాన్ని పేర్కొని చిత్రం పూర్తిచేయడమే కాకుండా విడుదల కూడా జరిగేటట్టు ముందే తగు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

అనువాద శాఖ ఉపరైజిస్ట్రార్ శ్రీ యస్. ఎ. రమణారావు సాంకేతిక నిపుణులను పరిచయంచేశారు. విద్యాశాఖలో సాంస్కృతిక వ్యవహారాల అధికారి శ్రీ అంతటి నరసింహం ఆంధ్రపత్రిక ప్రతినిధి శ్రీ శ్రీనివాస్, శ్రీ జి. రామకృష్ణరావు పాల్గొని సభ్యులను అభినందించారు.

దర్శకుడు కె.యస్. రామిరెడ్డి తమతొలి ప్రయత్నాన్ని వివరించారు. శ్రీ ఆంధ్ర సాంబమూర్తి వందనసమర్పణ చేశారు. సంజయ్‌మానిక్ అనే కొత్త సంగీత దర్శకులు ఈ చిత్రానికి సంగీతాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంలో ప్రొడ్యూసర్లు, వస్తున్నారు జాగ్రత్త అనే నాటకాన్ని కూడా ప్రదర్శించారు.

రామారావుతో సినిమాస్కోప్ చిత్రం

సత్యచిత్రసంస్థ యస్.టి. రామారావుతో నిర్మిస్తున్న సినిమాస్కోప్ వర్ణచిత్రానికి నవంబరు ఒకటవతేదీన పాటల రికార్డింగ్‌తో ముహూర్తం ప్రసాద్ స్టూడియోలో జరిగింది.

ఆరోజున 'ఎన్నాళ్ళకెన్నాళ్ళకు' అనే పాటను బాలసుబ్రహ్మణ్యం, సుశీల, జానకి తదితరులు పాడగా రికార్డ్ చేశారు. ఈ పాటను చిత్రంలో యస్.టి.ఆర్. జయప్రద, జయసుధ మరో వందమంది యువతీ యువకులలో అవుట్‌డోర్‌లో చిత్రీకరిస్తారు. ఈ పాట చిత్రీకరణకు సుమారు రెండులక్షల రూపాయలు వ్యయం చేస్తారట నవంబరు 3,4 తేదీల్లో మరో రెండుపాటలు రికార్డ్‌చేశారు. అందులో ఒకటి "అమ్మతోడు అబ్బలోడు-నీరోడు, నాలోడుదరోడు" అనేది మరోటి "కోకిలమ్మ పెళ్ళికోసంతా సందిరి, పూలన్నీ తలంబ్రాలు, పున్నమీలారిరేయి" అనేది ఈ రెండింటినీ బాలసుబ్రహ్మణ్యం సుశీల, జానకి పాడారు. ఈ చిత్రంలోగల మొత్తం ఆరుపాటల్లోనూ మరో మూడు పాటలు రికార్డుకావలసి వున్నది. ఈ అన్ని పాటలనూ వేటూరి సుందరరామ్మూర్తి రాశారు.

సత్యచిత్రవారి ఈ తృతీయ చిత్రం షూటింగ్ డిసెంబరు 20న ఇన్‌దోర్‌లో ప్రారంభంకానున్నది. ద్వితీయ విఘ్నం లేకుండా 31న కూడా షూటింగ్ జరుపుతారు. రెగ్యులర్ షూటింగ్ జనవరి 10 నుంచి మదుమలై అడవులలో ప్రారంభిస్తారు, చిత్రం షూటింగ్ మొత్తమంతా అక్కడే ఒకటే షెడ్యూల్‌లో ఫిబ్రవరి నెలాఖరుకు పూర్తవుతుంది.

యస్.టి.ఆర్., జయప్రద, జయసుధ, కాక సత్యనారాయణ, గుమ్మడి, నాగభూషణం, రాజబాబు, శ్రీధర్, కవిత, పండరీబాయి, జగ్గయ్య, ముఖ్యభూమికలు పోషిస్తున్న యీ చిత్రానికి మాటలు:ఇంద్రాల సంగీతం:కె.వి, మహాదేవన్, ఫొటోగ్రఫీ ఎ. విన్సెంట్, కళ: తోట. కూర్పు:రోటగిరి గోపాలరావు, దర్శకత్వం:కె. రాఘవేంద్ర రావు, నిర్మాతలు: సత్యనారాయణ, సూర్యనారాయణ.

అమెరికాలో 'ఫాస్లా' చిత్ర ప్రదర్శన

అమెరికాలో ఈనెల15నుండిప్రారంభం కాబోతున్న చలన చిత్రోత్సవంలో కె. ఎ. అబ్బాస్ నిర్మించిన హిందీ చిత్రం ఫాస్లా ప్రదర్శిస్తారు.

ఇటలీలో షూటింగ్ కోసం అనుమతి

జె. ఓమ్‌ప్రకాష్ నిర్మిస్తున్న "అషిక్ హూఁ బహారోంకా" చిత్రానికి ఇటలీలో కొన్ని ఔట్‌డోర్ దృశ్యాల చిత్రీకరించుకోడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. చేదాపులవలన ఈ చిత్రంలో ఇతివృత్తం. భారతీయ అణుశాస్త్రజ్ఞుడు విదేశాలలో పరిశోధనకు వెడతాడు. అక్కడి పరిశోధనాగారం యజమాని కూతురును ప్రేమిస్తాడు. విలను ప్రవేశించడం వగైరా కథనమూమూలే, రాజేష్‌ఖన్నా నాయకపాత్రను నిర్వహిస్తున్నాడు.

హృషికేశ్ ముఖర్జీ తెలుగు చిత్రం

హిందీ ఛాయ్‌మ్‌బెనెగల్, కన్నడ పుట్టన్న చెరొక తెలుగు చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న విషయం పాఠకులకుతెలుసు. బెంగాలీ మృణాల్‌సేన్ కూడా ఒక తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించదలచినట్టు విజయవాడలో ప్రకటించి ఉన్నాడు. ఇప్పుడు మరో హిందీ దర్శకుడు హృషికేశ్ ముఖర్జీకూడా తెలుగు చిత్రాలను అందించనున్న ఇతర భాషల దర్శకుల జాబితాలో చేరబోతున్నాడు.

హృషికేశ్ ముఖర్జీ హిందీ చిత్రం "అర్జున్‌పండితొ"ను ఎ. పూర్ణచంద్రరావు తెలుగులో పునర్నిర్మించడానికి హక్కులు కొన్నాడు. అంతేగాక అయినకే దర్శకత్వ దాయత్వతలను అప్పగించజూపారు. హృషికేశ్ ముఖర్జీ ఆ ప్రతిపాదనను అంగీకరించినట్టు తెలుస్తున్నది.

రావులపాలెంలో చిత్రీకరణ

శోభన్, జయసుధ, జయప్రదలు ముఖ్యభూమికలు నిర్వహిస్తున్న డి. వి. యస్. రాజు కొత్త వర్ణచిత్రం షూటింగ్ రావులపాలెంలో జరుగుతున్నది. ఈ షెడ్యూలు నెలాఖరు వరకు జరుగుతుంది.

పి.ఎ.పి. కొత్తచిత్రం అలు మంగలు

పి.ఎ.పి. వారు తమ రజతోత్సవ సంవత్సరంలో. అక్కినేని, వాణిశ్రీలతో నిర్మిస్తున్న భారీ వర్ణచిత్రానికి "అలు మగలు" అని పేరుపెట్టారు.

అన్నపూర్ణ స్టూడియోలో పత్రికా విలేకరులను సమావేశపరిచి నిర్మాత ఎ.వి.సుబ్బారావు ఈ విషయాన్ని ప్రకటించారు. తొలి షెడ్యూలులో శ్రీశ్రీ వ్రాసిన పాటను చిత్రీకరించడం పూర్తయిందని అన్నారు. డాక్టర్ సి. నారాయణరెడ్డి, వేటూరి వ్రాసిన పాటల రికార్డింగ్ పూర్తిఅయినాక, బహుశ కేరళలో వాటి చిత్రీకరణ జరుగుతుందని దర్శకుడు జాతినేని రామారావు చెప్పారు. జాతినేని చలపతిరావు సంగీత దర్శకుడు.

చిత్రాల నిర్మాణానికి కన్నడ కార్పొరేషన్ రుణసహాయం

ఇదివరకు స్టూడియోలు, లేబొరేటరీ, జనరేటింగ్ థియేటర్ల నిర్మాణానికి రుణ సహాయంఇస్తూ, కర్ణాటక రాష్ట్రంలో నిర్మాణమైన చిత్రాలకు సబ్సిడీలు ఇస్తున్న కర్ణాటక రాష్ట్ర చలన చిత్ర పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ మరో అడుగు ముందుకు వెసి చిత్ర నిర్మాణానికి కూడా రుణసహాయం ఇచ్చే పథకాన్ని చేపట్టినది. దేశంలో మొదటిదైన ఈ పథకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవరాజ్ అర్స్ ఈ నెల 10వ తేదీనాడు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ పథకం ప్రకారం తొలిదఫాగా నాలుగు చిత్రాలకు కార్పొరేషన్ పూర్తి పెట్టుబడిని సమకూరుస్తున్నది. ఈ నాలుగు చిత్రాలకు ఒకేసారి బెంగుళూరులోని కంఠీరవ స్టూడియోలో ఆ నాడు ముహూర్తం జరిగింది. కర్ణాటక సమాచార, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి కెమెరా స్విచ్‌ఆన్ చేశారు.

"అత్తవారిల్లు"పూర్తి

పి. ఎ. పి. వారు ప్రత్యగాత్మ దర్శకత్వంలో నిర్మిస్తున్న లఘుబడ్జెట్ చిత్రం గత వారం లేక్‌వ్యూ నెస్ట్‌జూస్‌లో జరిగిన షూటింగ్‌తో పూర్తయింది. నరసింహరాజు, ప్రభ, జి. వరలక్ష్మి, సూరపి తదితరులు నటించిన ఈ చిత్రం డిసెంబర్‌లో విడుదలవుతుంది.

దానవీరశూర కర్ణలో ఉత్తరగా దీప?

'దానవీర శూరకర్ణ'లో ఉత్తరగా దీప నటించే అవకాశం ఉంది. బాలకృష్ణకు జోడీగా చిరుప్రాయంలో ఉన్న చక్కని అమ్మాయికోసం ఎన్. టి. ఆర్. వెదుకుతుండే దీప అయన దృష్టికి వచ్చింది. అమెదు రామారావు ఇంకాచూడలేదు. కాని పిన్న రిపోర్టులనుబట్టి సుముఖంగా ఉన్నాడు.

మయ సభ

పైనిరక్షరలో యుద్ధ దృశ్యాల చిత్రీకరణ ముగించిన తర్వాత రామారావు తమ రామకృష్ణా స్టూడియోలో మొదటిఫ్లోరులో బళేషాలంగారాలలో నిర్మించిన భారీసెట్టులో మయసభ దృశ్యాల చిత్రీకరణ ప్రారంభించారు. జయమాలిని తదితర నర్తకీ మణులుకూడా దీనిలో పాల్గొన్నారు. ద్రౌపది పాత్ర నిర్వహిస్తున్న శారద, భీముడుపాత్ర నిర్వహిస్తున్న సత్యనారాయణ పాల్గొనే దృశ్యాలను తర్వాత చిత్రీకరిస్తారు.

చివరి షెడ్యూలు

డిసెంబరులో ఈ చిత్రం చివరి షెడ్యూలు ఉంటుంది. ఉత్తరాభిమన్యుల పాట కూడా ఒకటి చిత్రీకరించవలసి ఉన్నది. "నేరం నాదికాదు లకలకి" శతదినోత్సవంలో పాల్గొనడానికి నేను మదరాసు వెళ్ళిన రామారావు ఈ పాట రికార్డింగ్ కూడా జరిపించి తిరిగి వస్తారు.

కర్ణుడిని కృష్ణుడు పాండవుల వైపు ఆకర్షించడానికి యత్నించే దృశ్యాన్ని, కర్ణుడు శాపంపొందే దృశ్యాన్ని కూడా చివరి షెడ్యూలులో చిత్రీకరిస్తారు. దానితో చిత్రం పూర్తవుతుంది.

ఈ లోపల ఇంతవరకు చిత్రీకరించిన రషెస్ తెప్పించి ఎడిటింగ్ పనికూడా రామకృష్ణా స్టూడియోలోనే ప్రారంభిస్తారు. మామూలుగా ఎడిటర్లు తమకు నచ్చిన దృశ్యాలను ఎంపిక చేస్తుంటారు. కాని రామారావు విషయంలో అలాకాదు. ప్రతి షాట్ ఆయన చూచి తాను చెప్పదలచు కున్నది సరిగ్గావచ్చిందని పించే చేస్తారు.

హైదరాబాద్‌లో ఇంత భారీ పౌరాణిక చిత్రం సాధ్యమా అని చాలామంది అనుమానిస్తుంటారని, ఈ చిత్రం తెలుగులోనే కాక మొత్తం చిత్ర పరిశ్రమలోనేకాక చరిత్ర సృష్టించేదిగా ఉండగలదని రామారావు నమ్మకం వెలిబుచ్చారు.

బాలూమహేంద్ర రంగుల ఛాయాగ్రహణం చక్కగా ఉంది. జి. కె. వెంకటేష్ సుమధురమైన సంగీతాన్ని సమకూర్చారు. 'ఆనంద తాండవమాదే' అనేపాట, మధుర అలయాన్ని నేపథ్యంగా తీసుకొని చిత్రీకరించిన పద్ధతి మనోహరంగా ఉంది. నారాయణరెడ్డి ఆ పాట వ్రాశారు. 'ఒక వేణువు' అనే పాటను కొత్త గాయకుడు ఆనంద్ చక్కగా పాడారు. అయితే ఈ చిత్రంలోనెల్లా అద్భుతమైంది 'పాడన తెలుగుపాట' అన్నది. దేవులపల్లి కృష్ణశాస్త్రి రచన. సుశీల గొంతులో తన్మయత్వాన్ని కలిగిస్తుంది. థియేటర్ వదిలేశాకకూడా చెవుల్లోరింగుమంటూనేఉంటుంది. ఈపాటతో విరామసమయం ప్రకటించడంలో ఎంతైన ఔచిత్యం ఉంది. పాటపూర్తికాగానే చిత్రంలోని ప్రేక్షకులంతా లేచి నిలబడి హర్షధ్వానంచేస్తారు. హాలులో అదేఅవుతుంది.

ఎన్. కృష్ణంరాజు నిర్మించిన ఈ చక్కని చిత్రాన్ని అన్నపూర్ణా ఫిలిమ్స్‌వారు విడుదలచేశారు.

బ్రహ్మాండమైన 4వ వారం

సాగర్

జైసంతోషిమా

(సరికొత్త ప్రింటు) (కలర్)

3 ఆటలు: 3_30, 6_30, 9_30.

సాగర్‌లో నిర్మింపబడిన నూతన అలయంలో 'జై సంతోషిమా' దర్శనం చేసుకోండి ఈ అవకాశం జారవిడుచకండి.

ఈ హుండీలో వేయబడే కానుకలు హైదరాబాదు ముస్లింజంగ్‌హాల్‌లో గల సంతోషిమా అలయం నిమిత్తం వినియోగింపబడును.

9వ సంయుక్త వారం

ఆప్‌బీతి

అశోక్‌కుమార్, శశికపూర్, హేమమాలిని, నిరూప, అరుణాఇరాని, సుజీత్‌కుమార్, అస్రాని, ప్రేంనాథ్

దిల్‌షాద్ సుధ ప్రశాంత్

రోజూ 3 ఆటలు: 3_00, 6_15, 9_30

కాకతీయ_35 ఎం. ఎం. వరంగల్

—దిల్‌షాద్ రిలీజ్

మీ అభిమాన థియేటర్లలో త్వరలో విడుదల!